జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 14 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 6



# పొంగులేటి స్వగ్రామంలో రచ్చబండ కార్యక్రమం..

- అరుగు పై కూర్చుండి ప్రజా సమస్యలు విన్న మంత్రివర్యులు.



**కల్లూరు నవంబర్ 13 ప్రజా జ్యోతి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామ గ్రామాల్లో జరిగిన రచ్చబండ కార్యక్రమం తలపించేలా మంత్రి స్వగ్రామమైన నారాయణపురం లో స్వగృహం నందు చాలా మంది వివిధ సమస్యల పై పొంగులేటి శీనన్నకు వినతి పత్రాలు ఇచ్చారు. ఓ సామాన్యుడి లా ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించి దాదాపు రెండు గంటల సమయం ఆరుగు పైన కూర్చుండి అర్జీ దారుల వ్యక్తిగత సమస్యలా ను విన్నారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను వెంటనే

మిగతా 2 లో...



# ఇందిరా మహిళా డెయిరీని ఆదర్శంగా తీర్చిదిద్దాలి...

- పాఠశాలల సమగ్రాభివృద్ధి జరగాలి
- వచ్చే విద్యా సంవత్సరానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పూర్తవ్వాలి
- ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణాల మిగులు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- ముదిగొండ మండలం గంధసిరిలో ఇందిరా మహిళా డెయిరీ, విద్యా శాఖ, వైద్య శాఖలపై సమీక్షించిన డిప్యూటీ సీఎం

**రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**ముదిగొండ, నవంబర్13 (ప్రజా జ్యోతి):** ఇందిరా మహిళా డెయిరీ ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ముదిగొండ మండలం గంధసిరిలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ఇందిరా మహిళా డెయిరీ, విద్యా శాఖ, వైద్య శాఖల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఇందిరమ్మ మహిళా డెయిరీ లో మొదటి విడతగా గేదెల సేకరణ చేసినట్లు, రెండో విడత క్రింద ఓసిల నుండి 125 మంది లబ్ధిదారుల ఎంపిక చేసి గేదెల సేకరణ చేపట్టాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక అర్హులైన వారిని, పాడి పోషణ పట్ల

మిగతా 2 లో...



# ఇందిరమ్మ ప్రభుత్వం... పేదల నేస్తం!

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

- పాలేరు రిజర్వాయర్ లో చేప పిల్లల విడుదల
- రాబోయే రోజుల్లో రొయ్య పిల్లల పంపిణీకి మంత్రి భరోసా

**పాలేరు ఆర్.సి, నవంబర్ 13, ప్రజాజ్యోతి:** పేదల పక్షపాతిగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామ రిజర్వాయర్ లో చేప పిల్లలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలుగా పేదల

మిగతా 2 లో...

# గంధసిరి గ్రామంలో కాకతీయుల నాటి శివాలయం పునర్నిర్మాణ కార్యక్రమం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పీచ్ పాయింట్స్

**ముదిగొండ నవంబర్ 13(ప్రజా జ్యోతి):** ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వాన్ని ప్రజలకే అంకితం చేసాం, ప్రజలకే జవాబుదారీగా ఉంటాం.రాష్ట్రంలో ఎంత విద్యుత్తు డిమాండ్ పెరిగినా ఎలాంటి ఇబ్బంది లేకుండా కరెంటు సరఫరా చేసే వ్యవస్థను నెలకొల్పాం .ఈ ఈ రాష్ట్రంలో కరెంటు ఉత్పత్తి చేసింది రైతులకు ఉచితంగా ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలే. 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంత త్వరితగతిన ఇల్లు నిర్మించుకుంటే అంత వేగంగా బిల్లులు మంజూరు చేసుకుంటూ పోతాం.ప్రతి పైసా ప్రజల అవసరాలకు ఖర్చు పెడతాం, ఎట్టి పరిస్థితుల్లో దోపిడీకి గురి కానివ్వం, ప్రజల సొమ్ము దోపిడికి గురైతే అత్యంత ప్రమాదకరం.మన బిడ్డల భవిష్యత్తు మన భవిష్యత్తు వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యారంగానికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నాం.మహిళలంతా ఆత్మగౌరవంతో బతకాలని వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం, ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తాం.మధిర నియోజకవర్గంలో 60 వేల మంది మహిళా సభ్యులు ఉన్న ఇందిరా మహిళ డెయిరీ దేశానికి



తలమానికంగా ఉండబోతోంది. రెండు సంవత్సరాల్లో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం, లక్షలాది సంఖ్యలో ప్రైవేటు ఉద్యోగాల భర్తీ కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జాబ్ మేళాలు నిర్వహిస్తోంది ఎక్కడ ఉన్న ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాను మధిర నియోజకవర్గ ప్రజలు వేసిన ప్రతి ఓటుకు గౌరవం తీసుకువస్తాను ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వాన్ని ప్రజలకే అంకితం చేసాం, ప్రజలకే జవాబుదారీగా ఉంటాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లోని ముదిగొండ మండలంలో కాకతీయ నాటి శివాలయం పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన వారు తాము లేకపోతే కరెట్టే ఉండదు రాష్ట్రం అంధకారమవుతుందని అన్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎంత విద్యుత్తు డిమాండ్ పెరిగినా ఎలాంటి ఇబ్బంది లేకుండా కరెంటు సరఫరా చేసే వ్యవస్థను నెలకొల్పాం, ఈ ఈ రాష్ట్రంలో కరెంటు ఉత్పత్తి చేసింది రైతులకు ఉచితంగా ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలే అని అన్నారు. 200 యూనిట్లు ఉచిత

మిగతా 2 లో...

## ఇందిరమ్మ ప్రభుత్వం... పేదల నేస్తం!



(మొదటి పేజీ తరువాయి...)

సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పాలన సాగిస్తోందని చెప్పారు. పేదల జీవనోపాధి కష్టాలపై దృష్టిపెట్టి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. మత్స్యకార సోదరుల అభ్యర్థన మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 101 మీడియం, మేజర్ రిజర్వాయర్లలో పెద్దసైజు రొయ్య పిల్లలను రాబోయే 15 రోజుల్లో విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అతి పెద్ద ప్రాజెక్టుగా ఉన్న పాలేరు రిజర్వాయర్ లో ఇప్పటికే రెండు సార్లు చేప పిల్లల విడుదల చేసినట్లు గుర్తుచేశారు. ఆర్భాటాలకు కాకుండా, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే వినియోగించే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.తరువాత కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 90 మంది లబ్ధిదారులకు రూ.37 లక్షల 97 వేల 500 విలువైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయి కుమార్, ఖమ్మం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, తహసిల్దార్ రవికుమార్, ఎంపిడీఓ, ప్రజా ప్రతినిధులు, మత్స్యకార సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పొంగులేటి స్వగ్రామంలో రచ్చబండ కార్యక్రమం..

(మొదటి పేజీ తరువాయి...)

పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. మండలంలో అధికారులు ఉండటం లేదా సమస్యలపై దరఖాస్తుల వెల్లువ చూసి మంత్రి అధికారులను హెచ్చరించారు.ఈ సందర్భంగా పేరువంచ గ్రామంలో మంత్రివర్యులు విద్యను అభ్యసించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందో చెప్పాలని కల్లూరు మండల విద్య అధికారులకు ఆదేశించారు. అనంతరం కల్లూరు ఎన్ ఎస్ ఎస్పి క్రాస్ రోడ్ లో గల వీరభద్ర స్వామి దేవాలయంలో అర్చకులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమం లలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పులి సాంబశివుడు, విద్య అధికారి పత్తిపాటి నివేదిత, రక్షణ శాఖ అధికారి డి హరిత, సెక్రెటరీ నరసింహారావు జిపిఓ లు అధికారులు, సిబ్బంది, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, జిల్లెల కృష్ణారెడ్డి, వీరబాబు, కాటేపల్లి కిరణ్, దారావత్ రవికుమార్, యాస శ్రీకాంత్, ఉబ్బన రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకురాలికి ఘన నివాళి



**ముదిగొండ నవంబర్ 13( ప్రజా జ్యోతి)** ముదిగొండ మండలం ఎడవెల్లి గ్రామంలో సిపిఎం పార్టీ సానుభూతిపరాలు చెరుకుపల్లి పెంటమ్మ మృతి చెందారు. వారి దిశ దశ కార్యక్రమానికి సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పాల్గొని పెంటమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ముదిగొండ మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం చింతకాని పార్టీమండల కార్యదర్శి రాచబంటి రాము సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు సత్యనారాయణ సిపిఎం పార్టీ మధిరడివిజన్ కమిటీ సభ్యులు టిఎస్ కళ్యాణ్ వేల్పుల భద్రయ్య. పార్టీ మండల కమిటీ సభ్యులు. ఇరుకు. నాగేశ్వరరావు.రైతు సంఘం మండల అధ్యక్షులు కందుల భాస్కరరావు కమలాపురం గ్రామ శాఖ కార్యదర్శి కుక్కల కుటుంబరావు.ఎడవల్లి గ్రామ శాఖ కార్యదర్శి ఎరుకల ఉపేందర్ ఉప్పలయ్య సైదులు రమేష్ గోపి మల్లయ్య వెంకన్న లక్ష్మయ్య సురేష్ నగేష్ వీరితోపాటు మృతురాలు కుమారులు చెరుకుపల్లి ముత్తయ్య వసంతరావు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా డెయిరీని ఆదర్శంగా తీర్చిదిద్దాలి...

(మొదటి పేజీ తరువాయి...)

ఆసక్తి ఉన్న వారిని చేయాలన్నారు. పశుగ్రాసం కోసం పటిష్ట కార్యాచరణ చేయాలన్నారు. క్లస్టర్ల వారిగా ఉన్న పశువులు, రాబోయే పశువులను దృష్టిలో పెట్టుకొని రోజుకు, నెలకు ఎంత పచ్చి గ్రాసం, ఎంత ఎండు గ్రాసం అవసరమో అంచనా వేసి, వాటి సరఫరాకు నిరుద్యోగ యువత నుండి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎండుగ్రాసం కు సంబంధించి ప్యాకేజి కవర్లపై ఇందిరా మహిళా డెయిరీ లోగో ముద్రించాలన్నారు. ప్రతి గేదెకు షెడ్డు ఉండేలా, షెడ్డుపై సోలార్ ప్యానల్ ఉండేలా కార్యాచరణ చేయాలన్నారు. కావాల్సిన షెడ్లను ఉపాధి హామీ క్రింద మంజూరుచేసి, పనులు వెంటనే ప్రారంభించి, పూర్తి చేయాలన్నారు. షెడ్లకు అంతటా ఒకే డిజైన్ ఉండేలా మోడల్ డిజైన్ చేపట్టాలన్నారు.పశు సంపద సంరక్షణకు పశు వైద్యశాలలను బలోపేతానికి, కావాల్సిన వైద్యులు, సిబ్బందికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. గేదెలను పశు వైద్యులు క్రమం తప్పకుండా పరీక్షలు చేయాలని, ప్రతి గేదెకు ఒక నెంబర్ కేటాయించి, వాటి హెల్త్ కార్డు తయారుచేయాలని అన్నారు.ఇప్పటికే గేదెలు అందించిన లబ్ధిదారులు పాలను విజయ డెయిరీ కి అందిస్తున్నారని, బ్యాంకు కిస్తీ పోనూ, మిగులు మొత్తము ఆదా చేయడానికి బ్యాంకర్లతో సంప్రదించి సేవింగ్స్ ఖాతాలు తెరవాలని అన్నారు. ఖర్చులు పోనూ మిగిలిన సొమ్మును దుబారా చేయకుండా ఆదా చేసుకొనెలా అవగాహన కల్పించాలని, ఈ దిశగా సమావేశాలు పెట్టి, ఆదా డబ్బును ప్రకటించి, ఎక్కువ మొత్తంలో ఆదా చేసిన 1, 2, 3 స్థానాల్లో ఉన్న వారికి బహుమతులు ఇచ్చి, ప్రోత్సహించాలని అన్నారు. మధిర నియోజకవర్గంలో పాఠశాలల సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలానికి 3 పాఠశాలలు ఎంపిక చేసి 800 మంది విద్యార్థులకు సరిపోను సకల వసతుల కల్పన చేసి, ప్రయివేటు పాఠశాలలకు మించి వసతుల కల్పన చేయాలని అన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రవాణాకు కార్యాచరణ చేసి ఒక సెమీ రెసిడెన్షియల్ స్కూల్ లుగా తీర్చిదిద్దాలన్నారు. నిర్మాణం లో ఉన్న కళాశాల భవనాల నిర్మాణాలు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.సిరిపురం జూనియర్ కళాశాల, ఐటిఐ, మధిర కళాశాల నిర్మాణాల్లో వేగం పెంచాలన్నారు.బోనకల్ మండలం లక్ష్మీపురం లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి నిర్మాణాలు పూర్తిచేసి, అందుబాటులోకి తేవాలన్నారు. ఈ దిశగా వచ్చే మే మాసానికి లక్ష్యంగా పెట్టుకొని కార్యాచరణ చేయాలన్నారు.మధిర ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. పరికరాల కొనుగోలు ప్రక్రియ పూర్తిచేసి, ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. వైద్యుల భర్తీకి చర్యలు తీసుకోవాలని అన్నారు.చింతకాని నర్సింగ్ కళాశాలకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. వైరా ఆసుపత్రికి సెంబంధించి నిధులు మంజూరుకు చర్యలు చేపట్టనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఇందిరమ్మ మహిళా డెయిరీ సక్సెస్ గా నడవడానికి అన్ని చర్యలు చేపడతామన్నారు. పశుగ్రాసం సరిపోను పకడ్బందీగా కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. క్లస్టర్ల వారిగా పశుగ్రాసం సరఫరాకు నిరుద్యోగ యువతకు గుర్తించి, వారికి ఉపాధికల్పనకు చర్యలు చేపడతామన్నారు. పాఠశాలల సమగ్ర అభివృద్ధికి ఆదేశాల ప్రకారం చర్యలు తీడుకుంటామన్నారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ చైతన్య జైనీ, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. శ్రీనివాసరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, మధిర నియోజకవర్గ తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, ఏపీఎం లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గంధసిరి గ్రామంలో కాకతీయుల నాటి శివాలయం పునర్నిర్మాణ కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి...)

విద్యుత్తు ఇస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమే అని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంత త్వరితగతిన ఇల్లు నిర్మించుకుంటే అంత వేగంగా బిల్లులు మంజూరు చేసుకుంటూ పోతాం అన్నారు. ఎన్నికలకు ముందు తాను చేపట్టిన పీపుల్స్ పాదయాత్రలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక మందిని కలిసి మాట్లాడినట్టు తెలిపారు. ఇల్లు లేని పేదలు 10 సంవత్సరాల పాటు టిఆర్ఎస్ పాలనలో ఎదురుచూసి కళ్ళు కాయలు కాసి అలసిపోయామని ప్రజలు తన చేయి పట్టుకొని తెలిపిన విషయాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. ఆనాడే పాదయాత్ర సందర్భంగా తన చేయి పట్టుకొని ముదిగొండ మండలంలో ఆవేదన వ్యక్తం చేసిన ప్రియాంక అనే ఆడబిడ్డకు తాను హామీ ఇచ్చాను, నీ ఒక్కదానికే కాదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇల్లు లేని పేదలందరికీ ఐదు లక్షలతో ఇల్లు నిర్మిస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని వాళ్ళందరికీ ఇల్లు నిర్మిస్తున్నాం, ఆనాడు పాదయాత్రలో ఇచ్చిన మాట మేరకు ముదిగొండ మండలానికి చెందిన ప్రియాంకకు ఇల్లు కేటాయించామని తెలిపారు. ఒకటి కాదు రెండు కాదు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మొదటి దశలో 3500 చొప్పున నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం అని డిప్యూటీ సీఎం వివరించారు. ఈరోజు తాను వచ్చే క్రమంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుని కలిసి వారితో ఆనందాన్ని పంచుకున్న విషయాన్ని వివరించారు. ఈ ప్రభుత్వం ప్రతి పైసా ప్రజల అవసరాలకు ఖర్చు పెడుతుంది, ఎట్టి పరిస్థితుల్లో దోపిడీకి గురి కానివ్వం, ప్రజల సొమ్ము దోపిడికి గురైతే అత్యంత ప్రమాదకరం అన్నారు. మన బిడ్డల భవిష్యత్తు మన భవిష్యత్తు వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యారంగానికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నాం అన్నారు. మన బిడ్డలు ప్రపంచంతో పోటీపడేలా అధికారంలోకి రాగానే బహిరంగ మార్కెట్లో పెరిగిన ధరల ప్రకారం మెస్ చార్జీలు పెంచేందుకు కమిటీ వేసి 20% డైట్, 200% కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ప్రపంచీకరణ జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో చదువుకునే ప్రతి బిడ్డ ప్రపంచంతో పోటీపడే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున నిర్మిస్తున్నాం అన్నారు. 2500 కోట్ల పెట్టుబడితో 25 ఎకరాల్లో ప్రతి పాఠశాల నిర్మాణం జరుగుతుంది అన్నారు. ఇందులో భాగంగా మధిర నియోజకవర్గంలోని బోనకల్లు మండలం లక్ష్మీపురంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వడివడిగా సాగుతున్నాయి అన్నారు. మహిళలంతా ఆత్మగౌరవంతో బతకాలని వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం, ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఇందిరా మహిళా క్రాంతి పథకాన్ని గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు పూర్తిగా ఎత్తివేశారు కానీ మహిళల సంక్షేమమే లక్ష్యంగా పని చేసే ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి వడ్డీ లేని రుణాల పథకాన్ని ప్రారంభించామన్నారు. ఒక కుటుంబాన్ని నిటారుగా నిలబెట్టే శక్తి మహిళకే ఉంది వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు. మధిర నియోజకవర్గంలో 60 వేల మంది మహిళా సభ్యులు ఉన్న ఇందిరా మహిళ డైరీ దేశానికి తలమానికంగా ఉండబోతోందనీ డిప్యూటీ సీఎం వివరించారు. నియోజకవర్గంలోని ఒక్కొక్క మహిళకు రెండు గేదలు పంపిణీ చేసి దేశంలోనే ప్రతిష్టాత్మక డెయిరీనీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దశలవారీగా గేదెల కొనుగోలు కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. దేశం అంతా మధిర నియోజకవర్గానికి రావాలి ఇక్కడ మహిళలు నిర్వహించే డెయిరీ నీ సందర్శించాలి అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే ఆత్మగౌరవం, ఉద్యోగం, ఉపాధి లభిస్తుందని అందరం ఆశించాం, ఉద్యమించాం అన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షను మన్నించి పార్లమెంట్లో బలం లేకపోయినా యూపీఐ చైర్మన్ సోనియా గాంధీ ఇతర పార్టీలతో మాట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయించారు అని డిప్యూటీ సీఎం వివరించారు. టిఆర్ఎస్ పాలకులు గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి గ్రూప్ వన్, టు పరీక్షను నిర్వహించలేకపోయారు అని ఎద్దేవా చేశారు. పంటలు పండించి రైతులు, కూలి చేసి భూమి లేని వారు, వెల్డింగ్ పనులు చేసుకున్న వారు తమ బిడ్డల భవిష్యత్తు కోసం చెమటోడ్చి హైదరాబాదులో కోచింగ్ సెంటర్లకు పంపితే ఆ పది సంవత్సరాలు కాలంలో గ్రూప్– 1, గ్రూప్ 2 నిర్వహించలేకపోయారు అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించడమే కాదు ఎన్ని అడ్డంకులు ఎదురైనా నియామక పత్రాలు సైతం అందించాము అన్నారు. గ్రూప్ 2 నియామకాలు జరిపి పత్రాలు సైతం అందించాము అని తెలిపారు. గత పాలకులు 10 సంవత్సరాల పాటు రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారు, రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు చేయలేకపోయారు కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన అందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. గుడి, బడి, మార్కెట్ కు మహిళలు ఎక్కడికి వెళ్లినా రూపాయ ప్రయాణం ఖర్చు లేకుండా ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత రవాణా సౌకర్యం కల్పించామని తెలిపారు. రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, ఈ సన్న బియ్యం బహిరంగ మార్కెట్లో కిలో 55 రూపాయలు పలుకుతుంది అన్నారు. ప్రతి ఒక్కరికి ఆరు కేజీల చొప్పున ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మందికి ఆరు కిలోలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో ఈ ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. ఎక్కడ ఉన్న ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాను, మధిర నియోజకవర్గ ప్రజలు వేసిన ప్రతి ఓటుకు గౌరవం తీసుకువస్తాను అన్నారు. మధిర ప్రజల ఇంటి బిడ్డగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానని తెలిపారు.

## పూజలకు కలశం చెంబులు వితరణ



**కారేపల్లి, నవంబర్ 13, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రం కారేపల్లిలోని అయ్యప్ప భక్త బృందం పీఠానికి ఇదే గ్రామానికి చెందిన ఓరుగంటి రాజు దంపతులు ఐదు కలశం చెంబులను గురువారం వితరణగా అందించారు. ఈ సందర్భంగా గురుస్వాములు దాతకు తీర్థప్రసాదాలు అందించారు. అయ్యప్ప భక్తులకు దాతలు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పీఠం గురు స్వాములు పాలిక సారయ్య, రాందాస్, పాలిక శ్రీనివాస్, సంగు సాయి, కేతుమల్ల శ్రీనివాస్, కనక వరప్రసాద్, దంతాల వెంకటేశ్వర్లు, పాలిక రమేష్, ముక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


## విద్యార్థులకు టీ షర్ట్,ప్యాంటు ఐడి కార్డుల పంపిణి

- **దాతలు తృప్తేష్, మంగీలాల్, మను.**



**కారేపల్లి, నవంబర్ 13, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గాదెపాడు ప్రభుత్వ పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తేజావత్ శారద చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రసకట్ల మల్లేశ్వరరావు అధ్యక్షతన బానోత్ మంగీలాల్ తన కళాశాల స్నేహితులు మను, తృప్తేష్ షా,జయసుధల ఆర్థిక సహకారముతో పిల్లలకు టీ షర్ట్, ప్యాంటు, ఐడి కార్డులు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా దాత బానోత్ మంగీలాల్ (టీచర్). యూటీఎఫ్ ఖమ్మం జిల్లా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకు ఏదైతే ఫలాలు అందించారో అది పిల్లలకు అందరికీ అందే విధంగా పిల్లలు రేపటి భావితరాలకు ఆదర్శంగా ఎదగాలని వారు పేర్కొన్నారు. రాబోయే కాలంలో తప్పకుండా నా వంతుగా హార్దికంగా సాయం చేస్తాను అని అన్నారు. గాదెపాడు గ్రామ పెద్దలు, యువకులు, తల్లిదండ్రులు, నాయకులు బానోత్ మంగీలాల్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన బాలల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుడు మంగీలాల్ వారి క్లాస్ మేట్ మిత్రులు తృప్తేష్, మను ల సహకారం తో సేవభావం తో చేస్తున్న పని చాలా గొప్పదని అభినందనలు తెలియజేశారు. వీరు గతలో గాదెపాడు ఒడ్డుగూడెం పాఠశాల లకు బ్యాగులు పంపిణి చేసిన సంగతి తెలిసిందే.కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి తేజావత్ శారద మాట్లాడుతు విద్యార్థులకు తనవంతుగా స్నేహితుల సహకారం తో విద్యార్థులకు నాన్యమైన టీ షర్ట్, ప్యాంటు మరియు ఐడి కార్డులు పంపిణి చేయడం చాలా మంచి కార్యక్రమంఅని అభినందనలు చెప్పినారు. యుటిఎఫ్ మండల అధ్యక్షులు కేవీ కృష్ణారావు, ఎటుకూరి నాగేశ్వరరావులు మాట్లాడుతూ సేవ భావం తో పని చేయాలనీ ఆ విధంగా సేవ చెస్తున్నా ఉద్యమ సహచరుడు మంగీలాల్ కి అభినందనీయులు తెలిపారు. అదేవిధముగా గ్రామ పెద్దలు వేముల రాముర్తి, సూర్యకుమార్, గడిపర్తి వీరభద్రరావు, రంజిత్ కుమార్ విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు బి. బిక్కు, జి. కిషన్, మురళి కృష్ణవేణి, కాంప్లెక్స్ సిఆర్పీ పరమేష్,అంగన్వాడీ టీచర్ రాణెమ్మ తదితరులు అభినందనలు చెప్పినారు.

## రమేష్ ను పరామర్శించిన వీరన్న



**కారేపల్లి, నవంబర్ 13, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని మొట్లగూ డెం పంచాయతీ చింతలపాడు గ్రామానికి చెందిన వాంకుడడోత్ రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలయ్యాడు. కాలికి గాయం కావడంతో ఇంట్లోనే ఉంటు చికిత్స తీసుకుంటున్నాడు. అతని యోగక్షమాలను గురువారం వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ అనుచరుడు, గిరిజన నేత అజ్మీర వీరన్న అక్కడికి వెళ్లి పరామర్శించి ఆయన కుటుంబానికి మనోధార్యాన్ని కల్పించాడు. ఈ కార్యక్రమంలో స్థానికులు బాదావత్ అనిల్ ,వాంకుడోత్ పూర్ణ,ప్రశాంత్,సతీష్,హరిప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదింటికి వెలుగులు తెచ్చే ప్రజా ప్రభుత్వం : మంత్రి పొంగులేటి

- **మంగాపురం తండా అభివృద్ధికి ₹7.65 కోట్లు**
- **బుద్దారం గ్రామాభివృద్ధికి ₹12.24 కోట్లు**
- **సీసీ రోడ్ల శంకుస్థాపన, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



**పాలేరు ఆర్.సి నవంబర్ 13 ప్రజా జ్యోతి:** రాష్ట్రంలో ప్రతి పేదింటికి వెలుగులు తెచ్చే దిశగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం ఆయన నేలకొండపల్లి మండలంలో పర్యటించి మంగాపురం తండా, బుద్దారం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.మంగాపురం తండాలో ₹30 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి, గత 20 నెలల్లో ₹57 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించామని తెలిపారు. మంగాపురం–నాచేపల్లి మధ్య ₹4.50 కోట్లతో బీటీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయని, రావిగూడెం–మంగాపురం తండా మధ్య ₹2.22 కోట్లతో బీటీ రోడ్డు పనులు పూర్తయ్యాయని వివరించారు. అదనంగా ₹7 లక్షలతో అంగన్వాడీ భవనం నిర్మాణం కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. మొత్తం మంగాపురం తండా అభివృద్ధికి ₹7.65 కోట్ల నిధులు మంజూరు చేశామని వెల్లడించారు.బుద్దారం గ్రామంలో ₹26 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించామని, నేలకొండపల్లి–గండ్రాయి బీటీ రోడ్డు పై ₹7 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు పూర్తి చేశామని చెప్పారు. గత 22 నెలల్లో బుద్దారం గ్రామాభివృద్ధికి మొత్తం ₹12.24 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. రెండు లక్షల వరకు పంట రుణమాఫీ పూర్తయిందని, రైతులకు మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు క్వింటాల్‌కు ₹500 బోనస్ అందిస్తున్నామని చెప్పారు. రైతు భరోసా కింద ₹9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్‌లో సన్నబియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు.గత ప్రభుత్వం పేదల గృహ నిర్మాణ పథకాలను విస్మరించిందని విమర్శించిన మంత్రి, ప్రజా ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ మూడు విడతల్లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు.నేలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో 58 మంది లబ్ధిదారులకు ₹20.29 లక్షల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నుపూసల సీతారాములు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎర్రయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## యస్.బి.ఐ.టి. కు ఎడ్యుకేషన్ చేంజ్ మేకర్ అవార్డ్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఐ.టి.సి అకాడమీ ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బ్రిడ్జ్ కార్యక్రమంలో 2025 వ వార్షిక సంవత్సరానికి గాను స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలకు ఎడ్యుకేషన్ చేంజ్ మేకర్ అవార్డ్ అందుకుందని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. గురువారం హైదరాబాద్ లో నిర్వహించిన బ్రిడ్జ్ 2025 కార్యక్రమంలో తమిళనాడు రాష్ట్ర ఐ.టీ. శాఖ మంత్రి పళనివేల్ త్యాగరాజన్ చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేవలం మూడు కళాశాలలను మాత్రమే ఎంపిక చేయగా, తమ కళాశాల మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. ఉన్నత విద్యా ప్రమాణాలలో విప్లవాత్మక మార్పులు రూపొందించినందుకు గాను ఈ అవార్డుకు కళాశాల ఎంపికైనట్లు తెలిపారు.డిజిటల్ విద్యను అందించడం, దిగ్గజ కంపెనీలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం, ఇన్నోవేషన్ సెల్ ఏర్పాటు చేయడం, రీసెర్చ్ కు పెద్ద పీట వేయడం వంటి విప్లవాత్మక మార్పులు అందించడం ద్వారా తమ కళాశాల రాష్ట్ర స్థాయిలో గుర్తింపును సాధించిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. ఐ.సి.టి. అకాడమీ సహకారంతో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక రంగాలలో శిక్షణను ఇప్పించుటలో, అధ్యాపకులకు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యా వ్యవస్థలో మార్పులు సాధించడం ద్వారా కళాశాల ఈ అవార్డును అందుకున్నదని కళాశాల వైస్ చైర్మన్ శ్రీ చైతన్య అభిప్రాయపడ్డారు.గత సంవత్సరంలో ప్రతిష్టాత్మక అటానమస్ మరియు న్యాక్ ఏ+ హోదా కళాశాలకు వచ్చాయని ఈ సంవత్సరం ఐ.బి.యమ్. అవార్డుతో పాటు ఐ.సి.టి. అవార్డు దక్కించుకోవడం ఎంతో గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ అభిప్రాయపడ్డారు. తమ కళాశాలకు ఈ గుర్తింపును అందించడానికి సహకరించిన ఐ.టి.సి. అకాడమీ స్టేట్ హెడ్ బి. గోపాల్, రిలేషన్ షిప్ మేనేజర్ షేక్ గౌస్ పాషా కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతంగా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ వి కోటేశ్వరావు,అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఖమ్మం కలెక్టరేట్ ముందు ప్రదర్శన ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బజ్జురి వెంకట్రామిరెడ్డి అధ్యక్షత వహించగా ధర్నాను ఉద్దేశించి అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరరావు గారు సిపిఎం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవు నూరి మదన్న ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు ఏం రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ రంగం కేంద్ర రాష్ట్రరైతు వ్యతిరేక విధానాల మూలంగా తీవ్ర సంక్షోభంలోకి నెట్టి వేయబడిందని ఖమ్మం జిల్లాలో కూడా ఈ ఖరీఫ్ సీజన్లో వేలాది ఎకరాలలో రైతాంగం వరి పత్తి మిర్చి మొక్కజ పంటలను లక్షలాది రూపాయల పెట్టుబడులు పెట్టి సాగు చేయడం జరిగిందని ప్రకృతి వైపరీత్యాలు అతివృష్టిగత నెల చివరలో వచ్చిన భారీ ముందా తుఫాన్ మూలంగా వంటలు మొత్తం దెబ్బతిని రైతాంగం తీవ్రంగా నష్టానికి గురై రైతాంగం ఆత్మహత్యలకు గురి అయ్యే పరిస్థితి ఏర్పడిందని జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా రైతాంగ పరిస్థితిని తుఫాన్ సహాయక చర్యలను చేపట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకొని వంటల నష్టపరిహారం చెల్లించాలని తేమతో సంబంధం లేకుండా అన్ని రకాల పంటలను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని మధ్య దళారీల దోపిడీలను అరికట్టాలని అన్ని మండల కేంద్రాలలో సిసిఐ ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతాంగాన్ని గందరగోళానికి గురిచేసే కపాస్ యాప్ పద్ధతిని ఎత్తివేయాలని రైతాంగాన్ని ప్రభుత్వాలు అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల భవిష్యత్తులో రైతాంగాని అన్నివర గల ప్రజలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో ఏవో కి ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ఎస్కే కాసిం సురేష్సుదర్శన్ నాగయ్య మురళి టి అప్పారావు కే శ్రీనివాస్ రెడ్డి రామస్వామి వీరస్వామి ప్రజా సంఘాల రాష్ట్రనాయకులు రాష్ట్ర నాయకులు కోలా లక్ష్మీనారాయణ ఎస్ కే సుభాన్ గొర్రెపాటి రమేష్ పి మోహన్ రావు జి మస్తాన్. ఐ.వి. వివి రావు. ఉమామహేశ్వరరావుపి లక్ష్మక్క వై జానకి కల్పన కుర్ర శ్రీనివాస్ గురువయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు.



# అమ్మానాన్నలు, గురువుల పట్ల ఎల్లప్పుడూ మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలి

- **రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
- **చదువుతో పాటు మంచి విలువలు కలిగి ఉండాలి**






**పాలేరు ఆర్.సి నవంబర్ 13 ప్రజా జ్యోతి:** అమ్మానాన్నలు, గురువుల పట్ల ఎల్లప్పుడూ మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఇన్ స్పైర్ అండ్ ఇగ్నేట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు గురువారం నిర్వహించిన వ్యక్తిగత నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,రంజిత్ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన నైపుణ్య అభివృద్ధి శిక్షణకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వజ్రం కూడా సానపెడితే విలువ తెలుస్తుందని, అదే విధంగా తల్లిదండ్రుల, గురువుల మీద మనకు ఉన్న ప్రేమ గుర్తుకు వచ్చేలా, మనలోనీ భావోద్వేగాలను రంజిత్ బృందం తట్టి లేపారని అన్నారు. అమ్మ నాన్నల ప్రేమ చాలా గొప్పదని, మనం గురువులకు ఇవ్వాల్సిన గౌరవాన్ని రంజిత్ చాలా చక్కగా వివరించారని, ఇదే రీతీలో పాలేరు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని అన్నారు. రంజిత్ బృందం అందించే కాన్సెప్ట్ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు ముఖ్యమంత్రితో కూడా చర్చిస్తానని మంత్రి పేర్కొన్నారు. మనల్ని నిస్వార్థంగా ప్రేమించేది అమ్మ నాన్న, గురువులు మాత్రమేనని మంత్రి తెలిపారు. నేడు విద్యాసంస్థల్లో అనేకమంది పిల్లలు, యువకులు డ్రగ్స్ ఇతర చెడు అలవాట్లకు బానిసలు అవుతున్నారని, డ్రగ్స్ భూతం నిర్మూలనకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని, పిల్లలు చెడు అలవాట్ల వైపు ఎట్టి పరిస్థితిలో చూడవద్దని మంత్రి సూచించారు. అమ్మా నాన్నలు మన మీద పెట్టుకున్న ఆశలను గుర్తు చేసుకుంటూ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యసాధనకు విద్యార్థులు కృషి చేయాలని మంత్రి సూచించారు. భవిష్యత్తులో ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తల్లిదండ్రులు మనపై పెట్టుకున్న నమ్మకం నిలబెట్టుకోవాలని అన్నారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, మానవతా విలువలు, మనుషులలో సున్నితత్వం మేల్కొల్పాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం సఫలీకృతమైందని అన్నారు. కెరియర్లో పెద్ద స్థాయికి చేరుకోవడం ఎంత ముఖ్యమో మనం అందరం మనుషులుగా విలువలతో జీవించడం అంతే ముఖ్యమని అన్నారు. మంచి సామర్థ్యం గల యువత చెడు మార్గంలో ప్రయాణించడం వల్ల వినాశనం వైపు వెళ్తున్నారని అదనపు కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. చదువుతో పాటు మంచి విలువలు, సంస్కారం కలిగి ఉండటం చాలా కీలకమని అన్నారు.అనంతరం పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జూనియర్ కళాశాలలో చదువుతున్న 34మంది బాలికలకు మంత్రివర్యులు సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఎంఈఓ., పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ వాసికి అత్యవసర వైద్య చికిత్సకు 1.25 లక్షలు ఎల్ వో సి మంజూరు

- **ఆర్థిక సహాయం అందజేసిన ఎంపీ రఘురాం రెడ్డి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక హృదయ సంబంధిత తీవ్ర వ్యాధితో బాధపడుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కు చెందిన మిరియాల శివరామకృష్ణ అత్యవసర వైద్య చికిత్స కోసం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం రూ.1.25 లక్షల ఎల్ఓ సి పత్రం మంజూరు చేసింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్ లోని తన నివాసంలో ఎంపీ రఘురాం రెడ్డి.బాధితుడి తండ్రికి ఎల్ ఓ సీ అందజేశారు. నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( నిమ్స్)లో జరిగే ఈ శస్త్ర చికిత్స విజయవంతమై పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. తమ విజ్ఞప్తి మేరకు వెంటనే స్పందించి అత్యవసర ఆపరేషన్ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఎల్ఓసి మంజూరు చేయించిన ఎంపీ రఘురాం రెడ్డికి బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు ఆరోగ్య సూత్రాల బోధన





**మధిర ప్రజా జ్యోతి :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి రామారావు ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారిణి (జిల్లా అడిషనల్ కలెక్టర్ ) డాక్టర్ శ్రీజ సూచనలతో మధిర టివిఎం పాఠశాలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఆటల పోటీల ప్రాంగణంలో పీహెచ్ సీ వైద్యులు డాక్టర్ పృధ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో పారా మెడికల్ సిబ్బంది సహకారంతో ప్రధమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలు బోధించారు స్థానిక బాలికల ఉన్నత పాఠశాల బాలికలకు పలు ఆరోగ్య రక్షణ కార్యక్రమాలపై సంపూర్ణముగా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మండల విద్య శాఖ అధికారి వై ప్రభాకర్, మధిర –1పల్లె దవఖాన వైద్యురాలు డాక్టర్ హేమలత, క్రీడల కన్వీనర్ పి డి చిన్ని విజయ్ రాజు, హెచ్ ఎమ్ హైమావతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీస్ ర్ వి వెంకటేశ్వర్లు హెచ్ఎస్ లు సుబ్బలక్ష్మి కొండ య్య ఎఎన్ఎమ్ లు వై లక్ష్మి జె విజయ్ లక్ష్మి ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ విభాగంలోనూ ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్ సాధించిన కూసుమంచి విద్యార్థులు

**పాలేరు ఆర్.సి నవంబర్ 13 ప్రజా జ్యోతి :** ఖమ్మంజిల్లా మధిర నియోజకవర్గంలో బోనకల్ జూనియర్ కళాశాలలో నవంబర్ 11 నుండి 13 వరకు జరిగిన ఎంజేపి జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో కూసుమంచి బిసి గురుకుల అండర్ –14 విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి ఓవర్ ఆల్ చాంపియన్ షిప్ ను సొంతం చేసుకున్నారు. ఈ పోటీల్లో విద్యార్థులు పలు విభాగాలలో ప్రతిభ చూపారు.100 మీటర్ల పరుగు పందెంలో డి. వేదాంత్ ప్రథమ స్థానం, 600 మీటర్ల పరుగు పందెం లో కె.యశ్వంత్ ద్వితీయ స్థానం, షాట్ పుట్ లో కె. యశ్వంత్ ప్రథమ స్థానం, స్థానం, లాంగ్ జంప్ లో ఆర్. చైతన్య ప్రథమ స్థానం, కె. యశ్వంత్ ద్వితీయ స్థానం,చెస్ లో కె. కౌశిక్ ప్రథమ స్థానం సాధించారు. ఖోఖోలో ద్వితీయ స్థానం, కబడ్డీలో ప్రథమ స్థానం సాధించడం విశేషం. ఈ పోటీల్లో కె. యశ్వంత్ అథ్లెటిక్స్ ఛాంపియన్ గా నిలిచాడు. మహాత్మ జ్యోతిబా పూలె బిసి గురుకులాల కార్యదర్శి బి.సైదులు,ఖమ్మం జిల్లా ఆర్సిఒ సి.హెచ్ రాంబాబు,డిసిఒ లు ఎం. సుష్మ, బ్యూలారాణి,ప్రిన్సిపాల్స్ పేరబోయిన మల్లయ్య,ఆర్. శ్రావణి,ఆర్. రాము విజేతలందరికీ బహుమతులు అందజేశారు.ఏటీపీ బి.వెంకటేశ్వర్లు, వార్డెన్ వెంకట నర్సయ్య, పీఈటీ నరసింహతో పాటు ఉపాధ్యాయ బృందం సిబ్బంది అభినందనలు తెలిపారు. విద్యార్థుల విజయంపై తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.



## అవగాహనతో మధుమేహాన్ని నివారించవచ్చు

- **డా. డి. రామారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు ప్రపంచ మధుమేహ దినం నవంబర్ 14 ను పురస్కరించుకొని జిల్లా ప్రోగ్రాం అధికారులు డా. బి. చందు నాయక్, డా. బిందు శ్రీ లతో సమావేశమైప్రజలకు మధుమేహ వ్యాధి పట్ల అవగాహన కల్పించడానికి పలు సూచనలు చేశారు.మధుమేహంపై అవగాహన పెంచడం, సమస్యలను నివారించడం, రోగులకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా ప్రపంచ మధుమేహ దినం నిర్వహించడం జరుగుతున్నదని, రోజురోజుకు మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతుండటం వల్ల సరైన రోగ నిర్ధారణ, చికిత్స యొక్క ప్రాముఖ్యతపై దృష్టి సారించాలని, ముఖ్యంగా ఉద్యోగులలో మధుమేహం పై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.మధుమేహం బారిన పడ్డ ఉద్యోగులకు అవగాహన కల్పించడం వల్ల ఉత్పాదకత మరియు వివక్షను తగ్గించడంపై దృష్టి పెట్టడం వల్ల సానుకూలమైన మార్పులు సంభవిస్తాయని,ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ వంటి సంస్థలు తెలియజేస్తున్నాయని,ప్రపంచవ్యాప్తంగా 500 మిలియన్లకు పైగా ప్రజలు మధుమేహంతో జీవిస్తున్నారని, అభివృద్ధి చెందుతున్న దేశాలలోచాలా మందికి మధుమేహం గురించి సరైన అవగాహన లేదని,మధుమేహంతో జీవించేవారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి మరియు నివారణ చర్యలపై దృష్టి పెట్టడానికి విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లాలో 77173 హైపర్ టెన్షన్ వ్యాధిగ్రస్థులకు గాను 50952 వ్యాధిగ్రస్థులకు, 55485 మధుమేహం వ్యాధిగ్రస్థులకు గాను 35598 పేషంట్లకు వైద్యఆరోగ్యశాఖ ద్వారా నాణ్యమైన మందులను ఉచితంగా అందించడం జరిగిందని, నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని జిల్లాలో ప్రపంచ మధుమేహ దినం ను శనివారం ఐ.డి.ఓ.సి.కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్న కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా ప్రజలకు,హైపర్ టెన్షన్, మధుమేహవ్యాధిగ్ర స్తులకు సందేశాన్ని అందిస్తారని,కార్యక్రమంలో జిల్లా అధికారులు, వైద్యాధికారులు, మెడికల్, పారా మెడికల్ సిబ్బంది,యువకులు,హాజరు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు కోరారు.

## పసుమర్తి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర





**కల్లూరు నవంబర్ 13 ప్రజా జ్యోతి:** అమ్మ అన్న పదానికి జన్మనిచ్చిన తల్లి రుణాన్ని ఎప్పటికీ తీర్చలేమని మరచిపోలేమని సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. గురువారం కల్లూరు పట్టణం లోని పసుమర్తి శ్రీనివాసరావు– రాంబాబు మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందిన సంఘటనను తెలుసుకొని వచ్చి పసుమర్తి సుభద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అమ్మ జ్ఞాపకాలను ఎవరు మర్చిపోరని అందరు హృదయాలలో ఆమె ఎప్పుడూ చిరస్థాయిగానే ఉంటారని ఆమె పంచిన ప్రేమలు అనురాగాలు మన ద్వారా మన పిల్లలకు మన బంధువులకు అటువంటి అనుబంధాలను ప్రేమలను ప్రతి ఒక్కరం బాధ్యతగా స్వీకరించి నెరవేర్చాలని ఇదే పెద్దలు మనకు నేర్పే గొప్ప విషయమని అన్నారు, కల్లూరు పట్టణ ఆర్యవైశ్య మాజీ అధ్యక్షులు నియోజకవర్గ కమిటీ సభ్యులు అయినా కల్లూరు మున్సిపాలిటీ చెందిన పసుమర్తి రాంబాబు, తన సోదరుడు శ్రీనివాస్ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి డాక్టర్ లక్కినేని రఘు, టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పేడకంటి రామకృష్ణ, కల్లూరు మాజీ సొసైటీ చైర్మన్ పెద్దబోయిన మల్లేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ మేకల కృష్ణ, షేక్ కమ్లి, టిఆర్ఎస్ పార్టీ కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, చారుగుండ్ల కిరణ్, సందీప్, ఇస్మాయిల్, ఉబ్బన వెంకటరత్నం, పొట్రూ.కిరణ్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కట్ట అర్లప్ప బానోత్ కృష్ణ , దార్ల. నరసింహారావు, సామెల్,టైలర్ ప్రసాద్, మౌర్య,టైలర్.జానీ తదితరులు పాల్గొన్నారు.

## నీటి యాజమాన్య పద్ధతులను పాటించాలి

- పాలేరు డివిజన్ ఉద్యాన అధికారి పి అపర్ణ



**పాలేరు ఆర్.సి నవంబర్ 13 ప్రజా జ్యోతి:** ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మిరపలో వచ్చే వేరు కుళ్ళు నివారణ చర్యలను ఏ విధంగా చేపట్టాలి అనే అంశంపై పాలేరు డివిజన్ ఉద్యాన శాఖ అధికారి పి అపర్ణ రైతులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా మిరప వేరు కుళ్ళు వచ్చే అవకాశం ఉన్నందున , నివారణ చర్యల్లో భాగంగా ముఖ్యమైనది 1.నీటి యాజమాన్యం అనగా ఎక్కువ నీటి తడులు ఇవ్వకుండా ఉండాలి. 2. వేరు కుళ్ళుతో ఎండిపోయిన లేదా చనిపోయిన మొక్కలను వెంటనే వేళ్ళతో సహా తీసివేయాలి . 3. 200 లీటర్ నీటిలో 5 కేజీ ట్రైకోడర్మా విరిడే , 3 కేజీ సూడోమోనస్ , 10 కేజీ బెల్లం కలిపి 24 గంటల తర్వాత అన్ని మిరప మొక్కల పాదులు తడుపుకోవాలి .4.కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రామ్ , కోసైడ్ కాపర్ 2గ్రామ లీటర్ నీటిలో కలిపి లేదా రోకో 2గ్రామ లీటర్ నీటిలో పిచికారీ చేయాలనీ పాలేరు డివిజన్ ఉద్యానవన అధికారి పి. అపర్ణ సూచించారు.

## ఖమ్మం నగర్ శాంతినగర్ 23వ డివిజన్లో ఉచిత వైద్య శిబిరం

- కార్పొరేటర్ ఎస్ కే మక్బూల్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఖ మ్మం నగరం శాంతినగర్ 23 వ డీ విజన కార్పొరేటర్ షేక్ మక్బూల్ ఆ ధ్వర్యాన గురువారం ఉదయం జం గాల రాజేశ్వర్ రావు సేవ్ యవ ర్ లివర్ ఫౌండేషన్,సాయిరామ్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం జరిగింది.ఈ శిబిరం లొ డాక్టర్ల జంగాల సునీల్ కుమార్ ఎండీ డీఎం, విజెష వర్మ ఎండీ నీఫరోలిజెస్ట్, శృవణి ఎండీ జనరల్ పిజిషియన్ సేవలు అందించినారు.ఈ కార్యక్రమం లొ డైరక్టర్ గడ్డం సామ్యూల్ గెడ్డామ్ డీవిజన నాయకు లు ఎస్.కె ఇలీయస్,కరిమూల,అజూ,జామల్ ఎండీ సలీం,ముజుబాయి ఝాన్సీ సృవంతి,శాంతి రాధాకృష్ణ, దాసరి శివ తదితరులు పాల్గొన్నరు.శిబి రంలొ 107 మంది పేషెంట్ పరీక్షలు నిర్వహించి ఉచితం గా మందులు అందజేశారు.

## నవ శకం ఆధ్వర్యంలో, విన్సెంట్ స్కూల్, ప్రిన్సిపాల్ కు వినతి పత్రం అందజేత



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :** మండల పరిధిలో గల సెంట్ విన్సెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ రాయ్, ఫాదర్ జమీల్,కు స్కూలు లో చదువుతున్న దిగువ మధ్యతరగతి విద్యార్థినీ విద్యార్థులకు ఫీజు లో రాయితీ కల్పించాలని నవ శకం ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు సహకారంతో వారికి వినతి పత్రం అందజేసినారు ఈ కార్యక్రమంలో, నవ శకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్, ఎర్రుపాలెం మండలం నవశకం ఇన్చార్జి మారబత్తుల మోహన్ రావు ప్రధాన కార్యదర్శి సగుర్తి వెంకటేష్ నవశకం ఉపాధ్యక్షులు కొర్లపాటి వెంకటేశ్వరావు బొక్క బుజ్జిబాబు దేవరకొండ సుధాకర్ కుంపటి నాగమల్లేశ్వర రావు , బలుగూరి, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

- భావితరాలకు మనం అందించే అతి గొప్ప ఆస్తి విద్య
- కేజీబీవీ విద్యార్థులకు ప్లే గ్రౌండ్ అందించేందుకు కృషి
- కొక్కిరేణి గ్రామంలో 7 కోట్ల 21 లక్షలతో అభివృద్ధి పనులు మంజూరు
- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి





**తిరుమలాయపాలెం, నవంబర్ 13, ప్రజా జ్యోతి :** భావితరాలకు మనం అందించే అధిక ఆస్తి విద్య మాత్రమేనని దానికోసం ప్రభుత్వం ఎంతైనా ఖర్చు పెడుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి కొక్కిరేణి గ్రామంలో 3 కోట్ల లక్షలతో తిరుమలాయపాలెం నుండి పోచారం రోడ్డు, స్లాబు కల్వర్టు నిర్మాణ పనులకు, తిరుమలాయ పాలెం గ్రామంలో 61 లక్షలతో చేపట్టిన కెజిబివి భవన మరమ్మతు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేజీబీవీ తిరుమలాయపాలెం మరమ్మత్తు పనులకు 61 లక్షల రూపాయలు మంజూరు చేసుకున్నామని, డైనింగ్ హాల్, గ్రిల్, దోమల తెర, మొదలగు మరమ్మత్తు, పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా చూడాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. తిరుమలాయపాలెంలో ఐటిఐ ప్రభుత్వం మంజూరు చేసిందని, దానిని మెయిన్ రోడ్డు వద్ద షిఫ్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అక్కడ భూమి దొరికితే, ఇక్కడ ఖాళీగా ఉండే మూడు ఎకరాలు కేజీబీవీ ప్లే గ్రౌండ్ కోసం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చిన్నారుల బాధలు గమనించి 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంచడం జరిగిందని అన్నారు. భావితరాలకు అందించే ఆస్తిగా పరిగణించి విద్య, వైద్యం రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. 22 నెలల కాలంలో కొక్కిరేణి గ్రామంలో అభివృద్ధి పనులకు 7 కోట్ల 21 లక్షల రూపాయలు మంజూరు చేసిందని అన్నారు. అభివృద్ధి సంక్షేమం సమ ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు రెండు లక్షల వరకు పంట రుణమాఫీ పూర్తి చేసామని , రైతన్నలకు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్, రైతు భరోసా క్రింద 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతింటి కార్యక్రమం విస్మరిస్తే ప్రజా ప్రభుత్వంలో మొదటి సంవత్సరం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, కొక్కిరేణి గ్రామంలో మొదట విడత 34 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, మిగిలిన అర్హులకు రాబోయే 3 విడతల్లో ఇందిరమ్మ ఇండ్లను తప్పనిసరిగా మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం లబ్ధిదారులకు ఖాతాలలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని విద్యార్థులు మంత్రివర్యుల ద్వారా, పి.ఎస్.ఆర్. ట్రస్టు ద్వారా రెండు రకాలుగా లాభ పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం తరపున ఇవ్వలేని కార్యక్రమాలను కూడా పి.ఎస్.ఆర్. ట్రస్టు ద్వారా సహాయం అందిస్తున్నారని అన్నారు. విద్యార్థులు ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ బాగా చదువుకొని ఎదిగి గొప్ప స్థాయికి చేరుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కేజీబీవీలలో 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల అదనపు కలెక్టర్ సిబ్బందిని అభినందిస్తూ ఇంటర్ విద్యార్థులలో కూడా ఉత్తీర్ణత పెరగాలని, నీట్ , జెఈఈ పరీక్షలు మంచి ర్యాంకులు సాధించి దేశంలోనే అత్యుత్తమైన సంస్థలలో సీటు సంపాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైని, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, కస్తూరి బాయ్ కళాశాల ప్రిన్సిపాల్ రమా కుమారి తహసిల్దార్ లూథర్ విల్సన్ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, వ్యవసాయ శాఖ అధికారి నా రెడ్డి సీతారాం రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్, మాజీ జడ్పిటిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడా మంగీలాల్ నాయక్, స్పెషల్ ఆఫీసర్ రమేష్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్, పొట్ల కిరణ్, ఉన్నం రాజశేఖర్, షేక్ సైఫుద్దీన్, ఇస్లావత్ రవి, గుగ్గిళ్ళ అంబేద్కర్, సిరి గద్దె ఉపేందర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు కల్లూరు పట్టణంలో ఉచిత కంటి వైద్య శిబిరం

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు.



**కల్లూరు నవంబర్ 13 ప్రజా జ్యోతి:** రేపు కల్లూరు మండల వ్యాప్తంగా ప్రజలకు అందుబాటులో ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తారు అని కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు అన్నారు. గురువారం కల్లూరు పట్టణంలో తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పసుమర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన సందర్భంగా కల్లూరు మండల వ్యాప్తంగా ప్రజలకు ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని కల్లూరు పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమాన్ని సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభిస్తారని ఈ గొప్ప కార్యక్రమానికి ప్రజలందరూ ముందుకు వచ్చి ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని అవసరమైన ఆపరేషన్లకు ఉచితంగా చేపట్టనున్నారని వైద్య పరీక్షలు నిర్వహించి మందులు వంటివి అందించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో పాల్గొని మంత్రి తుమ్మల జన్మదిన రోజునే కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుంది కాబట్టి కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఖమ్మం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

- విజేతలకు బహుమతుల ప్రదానం



**మధిర ప్రజా జ్యోతి :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్–17 వాలీబాల్ బాల–బాలికల పోటీలు గురువారం మధిరలోని టీ.వి.ఎం పాఠశాలలో ఘనంగా ముగిశాయి. జిల్లాలోని 22 మండలాల నుంచి వచ్చిన సుమారు 480 మంది క్రీడాకారులు, 90 మంది వ్యాయామ ఉపాధ్యాయులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.రెండు రోజుల పాటు సాగిన ఈ పోటీల్లో మొత్తం 1000 మంది క్రీడాకారులు, 200 మంది అధికారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అధికారులు అందజేశారు.బాలుర విభాగంలో ఖమ్మం సౌత్ మండలం ప్రథమ బహుమతి, వేంసూర్ మండలం ద్వితీయ బహుమతి, పెనుబల్లి మండలం తృతీయ బహుమతిని గెలుచుకున్నాయి. బాలికల విభాగంలో ఖమ్మం రూరల్ మండలం ప్రథమ బహుమతి, కల్లూరు మండలం ద్వితీయ బహుమతి, ఖమ్మం సౌత్ మండలం తృతీయ బహుమతిని సాధించాయి.పోటీలకు హాజరైన అతిథుల్లో కమిషనర్ సంపత్ కుమార్, తహసీల్దార్ రాంబాబు, ఎస్‌జిఎఫ్ జిల్లా జాయింట్ సెక్రటరీ యాస రామారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వై.చిన్ని, సిఐ రమేష్, ఎంఈఓ ప్రభాకర్, జిల్లా ఎక్సైజ్ అధికారి నాగేందర్ రెడ్డి, ఎక్సైజ్ సిఐ రామ్మూర్తి, ప్రధానోపాధ్యాయులు సిహెచ్. శ్రీహరి, జి. శ్యాంబాబు, పవన్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, ఫిజికల్ డైరెక్టర్లు మారాబత్తుల జమలయ్య, శ్రీనివాస్ రెడ్డి, చైతన్య, వేణుగోపాల్, మాధవరావు, నరసింహారావు, సునీల్, అపర్ణ, జి. సత్యనారాయణరెడ్డి, ఎం. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.క్రీడాకారులకు రుచికరమైన ఉచిత భోజన సౌకర్యం కల్పించగా, ఈ సదుపాయాన్ని దాతలుగా సత్యం బాబు, వి.ఎస్. సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ & ఫర్నిచర్, లక్ష్మీ మెడికల్ మధిర వారు అందించారు.

## వేం నరేందర్ రెడ్డిని కలిసిన సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి నవంబర్13(ప్రజా జ్యోతి):** హైదరాబాద్ సెక్రెటరీయేట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు,సమస్యలు పై వారితో చర్చించినారు. అన్నిటిని పరిశీలించిన ఆయన,నియోజకవర్గ అభివృద్ధికి,సమస్యలు తీర్చేందుకు అండగా ఉంటానని తెలియజేశారు.

## రాష్టస్తాయి పోటీలకు అడసర్లపాడు విద్యార్ధి ఎంపిక



**వేంసూరు నవంబర్ 13 ప్రజాజ్యోతి :** అడసర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కోలా గోపాలకృష్ణ రాష్టస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక అయ్యాడు ఈ నెల 11 ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి పోటీలో 600 మీటర్లు విభాగంలో మొదట స్థానం సాధించాడు 14,15 జరుగనున్న రాష్టస్థాయి పోటీలో పాల్గొనవలసిన్నది.తమ విద్యార్థి ఈ ఘనత సాధించినందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు జుబ్బురు రాఘవను పాఠశాల ఉపాధ్యాయులు ప్రశంశించారు.

## బిసిల స్మశాన వాటికకు స్థలం కెటాయించాలి

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** తర తరాలుగా వారసత్వంగా కొనసాగుతునన్న బిసీల స్మశాన వాటిక స్థలాన్ని వేరొక సామాజిక వర్గం వారు తమదేనని వాదిస్తూ బిసీలకు అన్యాయం చేస్తున్నారని రెవిన్యూ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ఎన్నో సంవత్సరాలుగా ఉన్న సాంప్రదాయాన్ని కొనసాగించుకునేలా న్యాయం చేయాలని మండల పరిధిలోని ఎం.వెంకటాయాలెం గ్రామానికి చెందిన పలు బీసీ కుల సంఘాల నాయకులు తహాశీల్దారు వినతి పత్రం అందజేశారు. గురువారం మండల రెవిన్యూ కార్యాలయంలో ఖమ్మం రూరల్ తహాశీల్దార్ రాంప్రసాద్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎం. వెంకటాయపాలెం గ్రామం శివారులో గ్రామానికి చెందిన చాకలి, పద్మశాలి, ముదిరాజ్, కుమ్మరి, గౌడ, మంగళి, కంసలి, యాదవ తదితర బిసీ కులాల ప్రజలు గ్రామ శివారులోని స్థలాన్ని సృశానవాటికకు వినియోగించుకున్నామని, అక్కడ కొంత స్థలంలో విధ్యుత్ సబ్ స్టేషన్ ను నిర్మంచారని ఆ ప్రక్కను గ్రామంలోని మరో సామాజిక వర్గానికి చెందిన వారిది స్మశానవాటిక ఉందన్నారు. ఐతే అక్కడ ఉన్న ప్రభుత్వ భూమిని మొత్తం సర్వే చేసి వందల ఏండ్ల నుండి కొనసాగుతున్న విధంగానే తమ కులాలకు స్మశాన వాటికకు స్థలం కెటాయించాలని వారు తహాశీల్దారు ను కోరారు. తహాశీల్దారు కు వినతి పత్రం ఇచ్చిన వారిలో వివిధ బిసీ కులాలకు చెందిన మునిగంటి వెంకన్న, నేరెళ్ల నాగేశ్వరరావు, దేవరకొండ ఉపేందర్, మునిగంటి నర్సింహారావు, ఉపేందర్, కుర్రా వెంకన్న, బాల్నె యాదగిరి, తోకల పెద్ద వెంకన్న, నిధిగొండ బిక్షం, నిదిగొండ వెంకటేశ్వర్లు, రామగిరి నాగరాజు, గుండాల సమ్మయ్య , పడిగల నాగేశ్వరరావు, మునిగంటి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



## భక్త రామదాసు కలక్షేత్రంలో వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి కార్యక్రమం












**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక వందేమాతరం @150 కార్యక్రమం ఈ నెల 15వ తేదీన స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించడం జరిగుతుంది.సంజెయ్ రెడ్డి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ యూత్ రాష్ట్ర అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ యూత్ కాంగ్రెస్ భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో ప్రజల ఐక్యతకు, ఉద్యమ స్ఫూర్తి కి నినాదంగా మారిన వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ యువ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కాలసాని సంజయ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్ తెలిపారు,ఈ నెలలో 15న స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం లో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా మంత్రులు మరియు ఎంపీలు ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్, కమిషనర్ ఆఫ్ పోలీస్, ప్రభుత్వ ఉన్నత అధికారులు, కార్పొరేషన్ చైర్మన్లు తదితరులను ఆహ్వానించినట్టు వారు పేర్కొన్నారు, అలాగే గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాల్గొననున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 7,8,9వ తరగతి విద్యార్థులకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ★భారతదేశాన్ని జాగృతం చేసిన వందేమాతరం జాతీయ ఐక్యత అను అంశాలపై పోటీలో పాల్గొని విజేతలైన వారికి బహుమతి ప్రధానం ఉంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమ ముఖ్యంగా 1156 మహాత్మాగాంధీ 1ఫీట్ విగ్రహాల ప్రదర్శన, 156 చరఖాలు ప్రదర్శనగా నిర్వహణ ఉంది అని తెలిపారు అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు తో కార్యక్రమం కొనసాగుతోంది అని పేర్కొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం పెద్ద ఎత్తున విజయవంతం చేయడానికి యువతి యువకులు, మేధావులు,పురప్రముఖులు ముందుకు రావాలని వారు కోరారు.

## 108 అంబులెన్స్ లో మహిళా ప్రసవం తల్లి బిడ్డ క్షేమం



**మధిర ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా మధిర మండలం జిలుగుమడుగుకు చెందిన మంగళ పూడి నాగలక్ష్మి కి పురిటి నొప్పుల రావడంతో 108కి సమాచారం అందించారు అంబులెన్స్ ఖమ్మం వెళ్తుండగా మార్గం మధ్యలో సిరిపురం దాటగానే గర్భిణీ స్త్రీ కి నొప్పులు ఎక్కువ రావడంతో అంబులెన్స్ సిబ్బంది సకాలంలో స్పందించి డెలివరీ చేశారు నాగలక్ష్మి పండంటి ఆడపిల్లకు జన్మనిచ్చింది తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారని అంబులెన్స్ సిబ్బంది చెరుకుపల్లి విజయభాస్కర్ పైలట్ కనకపుడి రాజేష్ తెలియజేశారు సకాలంలో స్పందించి మహిళకు ప్రసవం చేసిన 108 సిబ్బంది నీ పలువురు అభినందించారు.

## లింగపాలెం విహహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర



**వేంసూరు నవంబర్ 13ప్రజాజ్యోతి :** వేంసూరు మండలంలో లింగపాలెం గ్రామానికి చెందిన మోరంపూడి రవీంద్రబాబు –మణి దంపతుల కుమార్తె సౌజన్య వివాహం గురువారం జరిగింది ఈ వేడుకకు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొని వదు వరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్ ఎర్ర రమేష్, మోరంపూడి ప్రసాద్, మోరంపూడి వెంకటేశ్వరావు బి ఆర్ యస్ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదించాలి

- **కామ్రేడ్ సామినేని రామారావుకు హత్య చేసిన హంతకులను అరెస్టు చేయాలి**
- **సీపీఐఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్**




**తిరుమ లాయ పాలెం, నవంబర్ 13, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవనంలో సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశం బింగి రమేష్ అధ్యక్షతన జరిగింది. గురువారం ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ హాజరై ప్రసంగించారు కేంద్ర ప్రభుత్వం పార్టీ టూ పర్సెంట్ బీసీల రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదించి అమలు చేయాలని మన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణ చేయకపోవడం వల్ల గ్రామ పంచాయతీలకు నిధులు రాక గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్నాయని, గ్రామాల అభివృద్ధికి నిధులను మంజూరు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు అట్లాగే ఖమ్మం జిల్లా చింతకాని మండలంలోని పాతర్లపాడు గ్రామంలో సిపిఎం మాజీ రాష్ట్ర సీనియర్ నాయకుడు సామినేని రామారావుని హత్య చేసిన దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని శిక్షపడేలా చూడాలని, ఇంతవరకు అరెస్టు చేయకపోవడం దారుణమని వెంటనే ఈ కేసును శోధించి దుండగులను అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు అట్లాగే అధిక వర్షాలకు దిగుబడి రాక రైతులు నష్టపోయారని నష్టపోయిన రైతులను వ్యవసాయ అధికారులు పంటను అంచనా వేసి వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండల కేంద్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని అనేక సంవత్సరాలుగా ఆందోళన నిర్వహిస్తున్న ఫలితం కనపడలేదని ఐటిఐ కళాశాల, నూతన బస్టాండ్, సెంట్రల్ లైటింగ్, షాపింగ్ కాంప్లెక్స్ తదితర విషయాలపై సిపిఎం పోరాడుతుందని వాటి పరిష్కారం కోసం అధికారులు చొరవ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల సీపీఎం సీనియర్ నాయకులు అంగిరేకుల నరసయ్య, దాసరి మహేందర్, తుళ్లూరు నాగేశ్వరరావు, కొత్తపల్లి వెంకన్న, పద్మనాభుల సుధాకర్ రావు, వెగ్గినాటి మంగతాయి, వశపొంగు వీరన్న, పప్పుల ప్రసాద్, దిండు మంగపతి, కోట ఉపేందర్ రెడ్డి, కొల్లిచలం స్వామి, బండారి సైదులు, బింగి రమేష్, ఎస్ కే ఇమామ్, భి.రాజేష్ రాథోడ్ సోమనబోయిన అంజి, పోలేపొంగు ముత్తయ్య, నేరుసుల వెంకటేష్, కొమ్ము నాగేశ్వరరావు, రాయిండ్ల సుందర్, గోపూజ రవి, సిద్దుల వెంకన్న, సతీష్, నాగేష్, పంచత్రి దాస్, మండల సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.